# P4 పథకం ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తోంది -- ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి





శ్రీకాళహస్తి ,పెన్ పవర్, మార్చి ,30: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్నా4 (పబ్లిక్--ప్రైవేట్--పీపుల్ పార్ట్‌నర్‌షిప్) పథకం ద్వారా ప్రజలకు విస్తృత ప్రయోజనాలు అందుతున్నాయని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి గల నాయకుడిగా రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. "సీబీఎన్ అంటే ఒక నమ్మకం, క్రమశిక్షణ, విజన్, అభివృద్ధి" అని పేర్కొంటూ, ఈ వయస్సులో కూడా యువకుడిలా శ్రమిస్తూ రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న నాయకుడు చంద్రబాబు నాయుడేనని ఎమ్మెల్యే అన్నారు. చంద్రబాబు నాయుడు విజనరీ ఆలోచనలకు ప్రతిరూపమే P4 పథకమని, పేదలను ఆర్థికంగా బలపరచడం దీని ప్రధాన లక్ష్యమని వివరించారు. పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే ఈ పథకం అసలు ఉద్దేశమని చెప్పారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పలు సంస్థలు ఈ పథకానికి ముందుకు వచ్చి సహకారం అందించడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పథకం ద్వారా లబ్ధి పొందుతున్న ప్రజలకు తోడ్పాటు అందిస్తున్న సంస్థలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వంపై విమర్శలు గుప్పించిన ఆయన, టిట్కో గృహాల నిర్మాణాన్ని మధ్యలోనే నిలిపివేసినట్టు ఆరోపించారు. పూర్తికి చేరువలో ఉన్న గృహాలను ఆపివేయడం బాధాకరమని, భారీ ఖర్చు చేసి కేవలం రంగుల పనులకు మాత్రమే పరిమితమయ్యారని విమర్శించారు. అభివృద్ధి పట్ల అవగాహన లేని నాయకత్వం గతంలో ఉందని, ప్రస్తుతం సీఎం చంద్రబాబు నాయుడు సమగ్ర అభివృద్ధికి కట్టుబడి రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి స్పష్టం చేశారు.

# జలదంకి మండలంలో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### పలు పంచాయితీల్లో జెండాలను ఆవిష్కరించిన టిడిపి మండల అధ్యక్షుడు మునగాల తిరుమలరెడ్డి




కావలి ఆర్ సి ఇంచార్జ్ పెన్ పవర్ మార్చి 29 జలదంకి మండలంలోని 17 పంచాయతీల్లో తెలుగుదేశం పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. పలు పంచాయతీలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న టిడిపి మండల అధ్యక్షుడు మునగాల తిరుమలరెడ్డి పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ముందుగా స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం భారీ కేకులు కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు తినిపించారు. మండలంలోని చామదల గ్రామంలో టిడిపి మండల అధ్యక్షుడు తిరుమలరెడ్డి ఆధ్వర్యంలో గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తిరుమల రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించి భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు తిరుమలరెడ్డి మాట్లాడుతూ దివంగత నేత ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి దేశ రాజకీయాల్లో తెలుగుజాతి ఔన్యతాన్ని, తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచ దేశాలకు అందించాడని అన్నారు. ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన కిలో రెండు రూపాయల బియ్యం పథకం, మహిళలకు ఆస్తి హక్కు లాంటి విషయాలు ఇప్పటికీ తెలుగు ప్రజలకు చిరస్మరణీయంగా గుర్తుండిపోయేలా ఉంటాయని అన్నారు. అటువంటి మహానేత అడుగుజాడల్లో, ఆయన సిద్ధాంతాలను పునికి పుచ్చుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలన లో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని కొనియాడారు. ఏప్రిల్ 1వ తేదీన వింజమూరులో జరుగనున్న చంద్రబాబు నాయుడు పర్యటనను జలదంకి మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ నేత ప్రభాకర్ రెడ్డి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి




ఇందుకూరుపేట పెన్ పవర్ మార్చి 30. ఇందుకూరుపేట మండలం కొమరిక గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుడూరు ప్రభాకర్ రెడ్డి ఆకస్మిక మరణం చెందడం పట్ల కోవూరు శాసనసభ్యురాలు ప్రశాంతి రెడ్డి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. కొమరిక గ్రామంలోని ప్రభాకర్ రెడ్డి నివాసానికి చేరుకున్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్ట సమయంలో కుటుంబానికి అండగా ఉంటామని ఆమె హామీ ఇచ్చారు.


# డిజిటల్ అరెస్ట్ మోసాలపై అప్రమత్తత తెలియజేయాలి

## జిల్లా ఎస్పీ తుషార్ డూడి సూచన



చిత్తూరు,పెన్ పవర్, మార్చి 30, నేటి డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు కొత్త రూపాల్లో పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి సూచించారు. ఇటీవల "డిజిటల్ అరెస్ట్" పేరిట జరుగుతున్న మోసాలు అధికమవుతున్నాయని ఆయన తెలిపారు. ప్రజలకు అవగాహన కల్పించే భాగంగా విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఈ విషయాలను వెల్లడించారు. నేరస్తులు పోలీస్,సీబీఐ,ఈడీ వంటి దర్యాప్తు సంస్థల అధికారులుగా నటిస్తూ ఫోన్ కాల్స్,వీడియో కాల్స్ లేదా మెసేజ్‌ల ద్వారా ప్రజలను సంప్రదించి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఎస్పీ వివరించారు. "మీపై కేసు నమోదైంది", "మీ ఆధార్ లేదా బ్యాంక్ ఖాతా అక్రమ కార్యకలాపాలకు ఉపయోగించబడింది" వంటి అబద్ధపు సమాచారంతో బాధితులను మోసగాళ్లు గందరగోళానికి గురిచేస్తారని చెప్పారు. ఇలాంటి సందర్భాల్లో బాధితులను గంటల తరబడి ఆన్‌లైన్‌లో ఉంచి,బయటకు వెళ్లనీయకుండా మానసిక ఒత్తిడి పెంచి, వారి వ్యక్తిగత వివరాలను సేకరించి చివరకు డబ్బులు ఆన్‌లైన్ ద్వారా బదిలీ చేయించుకుంటున్నారని పేర్కొన్నారు. పోలీసులు లేదా ఏదర్యాప్తు సంస్థలు కూడా వీడియో కాల్ ద్వారా ఎవరినీ అరెస్ట్ చేయవని,అలాంటి కాల్స్ వచ్చినప్పుడు వెంటనే అవి మోసపూరితమని గుర్తించాలని స్పష్టం చేశారు.భయపెట్టే కాల్స్ వచ్చినప్పుడు వెంటనే స్పందించకుండా కుటుంబ సభ్యులు లేదా స్థానిక పోలీసులతో సంప్రదించాలని సూచించారు. అలాగే, బ్యాంక్ ఖాతా వివరాలు,ఓటీపీలు, పాస్‌వర్డ్‌లు ఎవరితోనూ పంచుకోవద్దని హెచ్చరించారు. అనుమానాస్పద కాల్స్‌కు స్పందించకుండా, అధికారులుగా పరిచయం చేసుకునే వారి వివరాలను సమీప పోలీస్ స్టేషన్‌లో ధృవీకరించుకోవాలని సూచించారు. ఎటువంటి పరిస్థితుల్లోనూ ఆన్‌లైన్ ద్వారా డబ్బులు బదిలీ చేయవద్దని స్పష్టం చేశారు.ఇలాంటి మోసాలకు గురైన వారు వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ఎస్పీ కోరారు.సైబర్ నేరాలపై అవగాహన పెంపొందించేందుకు చిత్తూరు జిల్లా పోలీసులు నిరంతరం కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు.అప్రమత్తతే రక్షణ అని,ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండి ఇతరులకు కూడా ఈ విషయాన్ని తెలియజేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# సామాజిక సేవా కార్యక్రమాలకు రాష్ట్ర స్థాయి స్వర్ణాంధ్ర పి4 అవార్డుకు రోప్స్ సంస్థ




పలమనేరు,పెన్ పవర్, మార్చి 30, చిత్తూరు ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా రోప్స్ సంస్థ చైర్మన్ డాక్టర్. ధనశేఖరన్ ఆధ్వర్యంలో జరుగుతున్న సేవా మరియు అభివృద్ధి కార్యక్రమాలను గుర్తించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రస్థాయి అవార్డును రోప్స్ చైర్మన్కు అందజేశారు. అలాగే నియోజకవర్గ పరిధిలోని నాగమణి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీపురం సీతారామయ్య కు నిరంతరం చేస్తున్న సేవాకార్యక్రమాలను గుర్తించి ప్రభుత్వం ద్వారా ప్రసంసా పత్రం అందించారు. ఈ సందర్భంగా పి4 (జీరో పావర్టీ) మొదటి వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని, పలమనేరు నియోజకవర్గ పరిధిలో ఏర్పాటు చేసిన స్వర్ణాంధ్ర పి.4 ఫౌండేషన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పలమనేరు నియోజకవర్గం ప్రత్యేక అధికారి శ్రీదేవి పాల్గొని పి4 కార్యక్రమంలో భాగంగా రోప్స్ సంస్థ చేపట్టిన సామాజిక సేవా కార్యక్రమాలకు అభినందనలు తెలిపారు.రోప్స్ సంస్థ తరపున మేనేజర్ డాక్టర్.పాల్ రాజ్ పాల్గొని పలమనేరు మరియు కుప్పం నియోజకవర్గంలోని 4 మండలాల్లోని యానాది గిరిజన గ్రామాలలో విద్యా,వైద్య,సామాజిక మరియు ఆర్థిక అభివృద్ధి కోసం చేపడుతున్న కార్యక్రమాల గురించి మాట్లాడారు.పి4 వార్షికోత్సవం సందర్భంగా 12 మంది నిరుపేద మరియు ఒంటరి యానాది గిరిజన మహిళలకు ఒక్కొక్కరికి 25కిలోల చొప్పున బియ్యం, కందిపప్పు,వంట నూనె, పంచదార,రాగి పిండి మరియు శనగలు కలిగిన నిత్యావసర సరుకులను పంపిణీ చేసింది.అదనంగా 60 మంది నిరుపేద యానాది గిరిజన మహిళలకు చీరలు పంపిణీ చేయడంతో పాటు,యానాది గిరిజన గ్రామాలలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలకు ఐదు చాపలు మరియు వృద్ధ మహిళలకు దుప్పట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని మున్సిపల్ కమీషనర్ రమణారెడ్డి, మండలాల అభివృద్ధి అధికారులు,టీడీపీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# సొమ్ము ఒకడిది.. సోకొకడిది అన్న చందంగా చంద్రబాబు - కాకాణి



నెల్లూరు పెన్ పవర్ 30. ఇళ్ల పంపిణీ పేరుతో చంద్రబాబు మరో డ్రామా జగన్ కట్టించిన ఇళ్లను ఇప్పుడు పంచారు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఫైర్ నెల్లూరు జిల్లా వైఎస్సార్సీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి. నాయుడుపేట సభలో చంద్రబాబు అబద్ధాలు చంద్రబాబును ప్రజలు నమ్మే పరిస్థితి లేదు ఇళ్ల పంపిణీపై చంద్రబాబుచెప్పినవన్నీ అబద్దాలే :మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి స్పష్టీకరణ మేం 31.19 లక్షల ఇళ్ల స్థలాలిచ్చాం 21.75 లక్షల ఇళ్లు మంజూరు చేశాం అందులో 9 లక్షల ఇళ్లు పూర్తి చేసిచ్చాం నిరూపించేందుకు ఎక్కడైనా సిద్ధం తేల్చి చెప్పిన మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి జగన్ హయాంలో 1.25 లక్షల టిడ్కో ఇళ్ల పంపిణీ 300 ఎస్ఎఫ్‌టీ ఇల్లు ఒక్క రూపాయికే రిజిస్ట్రేషన్ పేదల కోసం మొత్తం రూ.12 వేల కోట్ల రాయితీ టిడ్కో ఇళ్లతో పాటు మౌలిక సౌకర్యాలూ కల్పించాం గుర్తు చేసిన మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి చంద్రబాబు హయాంలో టిడ్కో ఇళ్లు భారం టిడ్కో ఇళ్ల లబ్దిదారుల్ని రుణగ్రస్తుల్ని చేశారు ఒక్కొక్కరిపైనా రూ.7.2 లక్షల భారం మోపారు అమరావతిలోనూ పేదల కడుపు కొట్టారు:ప్రెస్‌మీట్‌లో కాకాణి గోవర్ధన్ రెడ్డి ధ్వజం

# 50 సంవత్సరాలు దాటిన కార్మికులను తొలగించడం అన్యాయం : సిఐటియు

కడప అర్బన్ : పెన్ పవర్, మార్చి, 30: రిమ్స్ లో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికులను 50 సంవత్సరాలు దాటాయని తొలగించడం అన్యాయమని, తొలగింపుకు పాల్పడిన పద్మావతి హాస్పిటలిటి ఫెసిలిటీ మేనేజ్మెంట్ సర్వీస్ యాజమాన్యం భాస్కర్ నాయుడు ను తక్షణం అరెస్ట్ చేసి, కాంట్రాక్టును బ్లాక్ లిస్టులో పెట్టాలని రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా కలెక్టరేట్ వద్ద సిఐటియు నగర కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ మాట్లాడుతూ రిమ్స్ ప్రారంభం నుంచి శానిటేషన్ సూపర్వైజర్ కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులను తొలగించడం అన్యాయమని చెప్పారు. అంతే కాకుండా 50 సంవత్సరాలు దాటిన వారిని దాదాపు 111 మందిని తొలగించడం దుర్మార్గమని పేర్కొన్నారు. ప్రస్తుతం వచ్చినటువంటి కాంట్రాక్టర్ పద్మావతి హాస్పిటలిటి ఫెసిలిటీ మేనేజ్మెంట్ సర్వీస్ యాజమాన్యం భాస్కర నాయుడు దుర్మార్గం అంతులేదని తెలిపారు. అదే తరుణంలో ఇక్కడ పనిచేస్తున్న సురేష్, బాలాజీ, చెన్నయ్య యాజమాన్యానికి అనుకూలంగా ఉంటూ మహిళా కార్మికులను దారుణంగా, దుర్మార్గంగా, అసభ్య పదజాలంతో దూషించడం దారుణమని తెలిపారు. ముఖ్యంగా రూ.18,600 ఇవ్వాల్సి ఉండగా కేవలం రూ.12,000 నుంచి రూ.13,000 మాత్రమే ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

